بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 18.8.2017 (TELUGU)**

**అల్లాహ్ తఆలా అనుగ్రహించనిదే మానవుని లోని గల అహంకార కీకటము నశించదు. నిజమైన దైవ ఏకత్వము ఏర్పడనిదే అల్లాహ్ తఆలా అనుగ్రహము లభించదు. తన సోదరుల హక్కులు చెల్లించని, సంధికి ముందడుగు వేయని, శత్రుత్వములను అంతము చేయని వ్యక్తి దైవ ఏకత్వమును నమ్మలేడు**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 18.8.2017 తేదీన బైతుల్ ఫుతూహ్ మోర్డన్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ పుస్తకము కష్తీ నూహ్‌లో ఇట్లనిరి. మీరు మనస్ఫూర్తిగా మారిపోవాలని అల్లాహ్ తఆలా ఆశించుచున్నాడు. అతడు మీతో ఒక మరణమును కోరుచున్నాడు. దాని తరువాత అతడు మీకు జీవితము ప్రసాదించును. కనుక మీరు త్వరగా పరస్పరం సంధి కుదుర్చుకోగలరు. తమ సోదరుల తప్పులను క్షమించుము. తన సోదరునితో సంధి కుదుర్చుకోని వ్యక్తి దుష్టుడు. అతడు విభేదము సృష్టించుచున్నందున వధించబడును. మీరు అహంకారమును అన్ని విధాలా వీడుము. ఎందుకనగా ఏ ద్వారము నుండి మీరు ఆహ్వానించబడిరో దాని నుండి గర్వితుడు ప్రవేశించలేడు. తన సోదరుని తప్పిదములను అధికముగా క్షమించువాడే మీలో గొప్ప సత్కార్యుడు. వివిధ ఉపన్యాసములలో, పాఠములలో తరచుగా జమాఅత్ సభ్యుల ముందు ఈ పంక్తి వినిపించబడును. సత్యులై అసత్యుల వలె నిరాడంబరత పాటించవలెనను వాక్యమును చాలా మంది అహ్మదీయులు ప్రస్తావించుచుందురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. న్యాయ వ్యవస్థ, వివాదముల గురించి గత ఖుత్బాలో నేను కొన్ని విషయములను ప్రస్తావించియుంటిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ బోధనలో ప్రవేశపెట్టిన ఈ పదములు తమను నమ్మేవారితో ఆశించినవే కాక వారి (అ) హృదయ కాంక్ష కూడ. కష్తీ నూహ్‌లోని బోధనను పూర్తిగా చదివినచో వ్యక్తి కలత కలుగును. ఇంత చెప్పినా క్షమించు, సంధికి వచ్చిన వారిని స్వీకరించుటకు మనలోని కొందరు సిద్ధముగా లేరు. అతడు వేరు చేయబడునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హెచ్చరించిరి. మొండితనము ప్రదర్శించి క్షమించనివాడు దుష్టుడని కూడ అనిరి. మొండితనమును ప్రదర్శించువారికి తీవ్ర హెచ్చరిక గలదు. వారు గమనించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరి ఒక వైపు మేము అశాంతిని ఏర్పడనివ్వము, మానసిక ఉద్రేకముల నుండి దూరముంటామని అంటూ రెండవ వైపు సంధికి ముందడగు వేయరు. అలాంటప్పుడు బైఅత్ ప్రతిజ్ఞను విడిచినట్లే అగును. బైఅత్ ప్రతిజ్ఞను పాటించినట్లు ఎట్లగును. మన జమాఅత్ సభ్యులు కేవలం మాటలకే పరిమితం కాకూడదని వారొక సందర్భమున సూచించిరి.

బైఅత్ ఆశయమును నెరవేర్చనిదే అల్లాహ్ తఆలా ఇష్టపడదు, అల్లాహ్ తఆలాను సంతోషపెట్టుటకు మానవుల హక్కు చెల్లించుట, సంధి, వినమ్రత అనివార్యమని వారు స్పష్టముగా తెలిపిరి. వారు తమ స్థితిని తెలుపుచు, క్షమించుటకు ఎంత విశాల మనసు తనకు గలదో తెలుపుచు ఇట్లనిరి. నన్ను వేల సార్లు మోసగాడు, అసత్యుడని పలిచి, నాకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి పన్యాగం పన్నిన వ్యక్తి సంధిని కోరుకున్నచో అతడు నన్ను ఏమన్నాడో, నాతో ఎలా వ్యవహరించాడో కూడ నాకు గుర్తుకు రాదని నేను దైవ ప్రమాణముగా తెలుపుచున్నాను. రెండు విషయములను గుర్తుంచుకోవాలని నేను ఉపదేశించుచున్నాను. ఒకటి అల్లాహ్‌తో భయపడుము. రెండవది తమ మనసు పట్ల వ్యవహరించినట్లే తమ సోదరుల పట్ల సానుభూతి చూపుము. ఎవరితోనైనా తప్పుపొర్లు జరిగినచో అతన్ని క్షమించవలెను. దానిని మొండిగా పట్టుకొని కుట్రను అలవర్చుకోకూడదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు ప్రపంచములో అనుక్షణం ప్రతి చోట మోసము, కుట్రల పరిస్థితి రాజ్యమేలుచున్నది. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరి ఒక రక్షణ కోటలో యున్నట్లు భావించుతాము. ప్రపంచ సాధారణ మోసము నుండి అల్లాహ్ తఆలా మనందరిని సురక్షితముగా యుంచినాడని కృతజ్ఞతలు తెలుపుతాము. సందర్భము వచ్చినప్పుడు ఇతరులతో ఆప్యాయంగా వ్యవహరించవలెను, సంధికి పునాది వేయవలెనని భావించినప్పుడే మనము నిజముగా సురక్షితముగా యున్నామని అనుక్షణం గుర్తుంచుకోవలెను. లేనిచో మన మాటలు నోటి మూటలై మిగిలిపోవును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రజా సేవ, సంధి ఎటువంటి సద్గుణమనగా దానిని అలవర్చుకోవాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదే పదే మనకు సూచించిరి. కనుక ప్రతి అహ్మదీ దీనిపై చాలా శ్రద్ధ చూపవలెను. ఇతరున్ని ఓడించిన వ్యక్తి వీరుడు కాడు. కోపము వచ్చినప్పుడు తనను తాను అదుపులో వుంచుకొన్న వ్యక్తియే నిజమైన వీరుడని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ఇటువంటి ఉత్తమ ప్రవర్తనలను ప్రదర్శించుట ఒక విశ్వాసికి తగినది. కోపము వచ్చినప్పుడు తనను తాను అదుపులో వుంచుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. వీరులు, ధీరులు మా జమాఅత్‌నకు అవసరం లేదు. ప్రవర్తనలను మార్చుకొనుటకు ప్రయత్నించే శక్తిమంతులు కావలెను. పర్వతమును కదిలించిన వ్యక్తి వీరుడు కాడు. ప్రవర్తనలను మార్చుకోగల సత్తా గల వ్యక్తియే నీజమైన వీరుడు. కనుక ప్రవర్తనలను మార్చుకొనుటకే సర్వశక్తిని ఉపయోగించుకొనుము. ఎందుకనగా ఇదే నిజమైన శక్తి, ధైర్యము. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇదే మన ఉద్దేశము కావలెను.

మరో సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. తన దుష్ప్రవర్తనలను వీడి, దురలవాట్లను వీడి సద్గుణములను పాటించిన వ్యక్తికి ఇది అద్భుత మహిమ అగును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఉత్తమ సద్గుణములను పొందుట ప్రతి ఒక్కరి కొరకు అద్భుతమే. బైఅత్ చేసి ఏ అద్భుతము జరిగినది, ఏ అద్భుతము చూపినారని ప్రజలందురు. గొప్ప ప్రవర్తనలను అలవర్చుకొనుట, దుష్కార్యములను వీడుటయే అద్భుతము. గర్వము, అహంకారమును వీడి నిరాడంబరత, వినమ్రతను అవలంభించినప్పుటు ఈ వినమ్రతే అద్భుతమగును. మహిమాన్వితుడు కావాలని మీలో ఎవరు ఆశించరు. సదా నిలుచు అద్భుతమేదైనా యున్నదంటే ఇదే అద్భుతము, ఇదే మహిమ. దుష్కార్యములను వీడి, దుష్ప్రవర్తనలకు దూరమై ఉత్తమ ప్రవర్తనలను అలవర్చుకొను విప్లవమునే మీరు మీలో ఏర్పరచుకోవలెను. ఒక విశ్వాసి ప్రజలు, అల్లాహ్ దృష్టిలో మహిమాన్వితుడు కావలెను. గొప్ప గొప్ప మహిమలను కూడ చూచి అంగీకరించని దుష్టులు ప్రవర్తనల స్థితిని చూచి తలవంచినవారు అనేకులున్నారు.

మానవుని లోపలి నుండి అహంకార కీటకము వెళ్లనిచో దైవ ఏకత్వముపై కూడ అతనికి విశ్వాసముండదని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. వాస్తవమేమనగా అల్లాహ్ తఆలా అనుగ్రహించనిదే ఈ కీటకములు (అహంకార కీటకములు) లోపలి నుండి వెళ్లవు. కనుక అల్లాహ్ తఆలా అనుగ్రహమును పొందుటకే ప్రయత్నించవలెను. ఇట్లనిరి. ఇవి చాలా సూక్ష్మమైన కీటకములు. అన్నిటి కంటే ఎక్కువ నష్టము వీటి వల్లనే సంభవించును. మానసిక కోరికలకు తలొగ్గి అల్లాహ్ తఆలా హక్కులు, హద్దులను దాటినవారు, ప్రజల హక్కులను కూడ హరించెదరు. వీరు నిరక్షరాస్యలు కారు. వీరిలో వేల మంది మౌల్వీ ఫాజిల్, ఆలిమ్‌లను (అనగా విద్యావంతులను) మీరు పొందెదరు. చాలా మంది సత్పురుషులు, సూఫీ అనబబడినను వారీ వ్యధులలో చిక్కుకొని యుందురు.

ఈ విగ్రహముల నుండి దూరముండుటయే వీరత్వము. వీటిని గుర్తించుటయే గొప్ప వివేకము, తెలివి తేటలు. ఈ విగ్రహముల వల్లనే పరస్పరం దాంబికము ఏర్పడును. వేలాది హత్యలు జరుగును. ఒక సోదరుడు మరొకని హక్కును హరించును. ఇలాగే వేలాది పాపములు వీటి వల్లనే సంభవించును. ఇట్లనిరి. ఇది ప్రతి రోజు ప్రతి క్షణం జరుగుచుండును. వస్తువులను ఎంతగా నమ్ముకున్నారనగా దేవున్ని ఒక పనికిమాలిన అవయవముగా నిర్ణయించిరి. దైవ ఏకత్వ నిజమైప భావమును అర్థము చేసుకున్నవారు చాలా తక్కువ మంది యున్నారు. వారినేమైనా

అన్నచో వెంటనే మేము ముస్లిములము కాదా? కలిమా చదవమా ? అని అందురు. కలిమాను నోటితో చదవడమే సరిపోవునని వారు భావించడం విచారకరం. వారిట్లనిరి. పవిత్ర కలిమా యదార్థమును తెలుసుకొని దానిని వాస్తవరూపంలో పాటించిన వ్యక్తి చాలా అభివృద్ధి చెందును, అల్లాహ్ తఆలా విచిత్ర మహిమలను దర్శించవచ్చునని నేను నిజముగా చెప్పుచున్నాను. నా జమాఅత్‌లో చాలా మంది చేరినారు, దైవ ఏకత్వమును అంగీకరిస్తారు కూడ. కాని వారు నమ్మరని నేను విచారముతో చెప్పుచున్నాను. తన సోదరుని హక్కును హరించువాడు, న్యాసమును పాటించనివాడు లేదా ఇతరత్రా పాపములకు పాల్పడువాడు దైవ ఏకత్వమును విశ్వసించునని నేను నమ్మలేను. తన సోదరుని హక్కును హరించువాడు, న్యాసమును పాటించనివాడు లా ఇలాహ ఇల్లల్లాహును నమ్మలేడు. ఎందుకనగా ఈ వరమును పొందగానే మానవునిలో అద్భుత మార్పు సంభవించుకొనును. అతనిలో కోపము, కుట్ర, ఈర్ష్య, దర్పన నిమిత్తం పనులు చేయు మొ॥ విగ్రహములు యుండవు. అల్లాహ్ తఆలాకు సమీపమున అతడు చేరును. అంతర్గత విగ్రహములు అనగా గర్వము, అహంకారము, అహంభవాము, కుట్ర, శత్రుత్వము, ఈర్ష్య, లోభినతము, దాంబికము, వాగ్దాన భంగము మొదలగునట్టివి దూరమైనప్పుడే ఈ మార్పు అతనిలో ఏర్పడును, అప్పుడే అతడు నిజమైన ఏక దైవారాధకుడగును. ఏకైక దేవున్ని నమ్ముతానని కేవలం నోటితో అనడం వలన ఎలాంటి లాభము చేకూర్చదు. నోటితో కలిమా చదివిని వెంటనే ఏదైనా విషయము మనసుకు నచ్చనిచో కోపము, ఆగ్రహమును దేవునిగా చేసుకొనును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. సారాంశమేమనగా అల్లాహ్ తఆలా అనుగ్రహించనిదే మానవునిలో గల అహంకార కీకటము నశించదు. నిజమైన దైవ ఏకత్వము ఏర్పడనిదే అల్లాహ్ తఆలా అనుగ్రహము లభించదు. కేవలం నోటితో లాఇలాహ ఇల్లల్లాహ్ అనడంతో ఎవరు ఏకదైవారాధకులు కాలేరు. ఏకదైవారాధకులగుటకు దేవున్ని సర్వశక్తుల యజమానిగా భావించుచు అతన్ని నిజమైన దైవముగా గర్తించుట అనివార్యము. అల్లాహ్ తఆలాను సర్వశక్తుల యజమానిగా భావించుచు అతన్ని నిజమైన దైవముగా గర్తించినచో ప్రాపంచిక సాకులు, వివిధ పద్ధతులలో ఇతర మానవుల హక్కులను ఎవరు హరించలేరు. తన సోదరుల హక్కులు చెల్లించని, సంధికి ముందడుగు వేయని, శత్రుత్వములను అంతము చేయని వ్యక్తి దైవ ఏకత్వమును నమ్మలేడు. వారి ఉపదేశ సారాంశమిది. ఈ సూత్రమును మనము గ్రహించినచో మనమందరము సదా సంధికి పునాది వేసినవారమవుతాము. ఇతరుల హక్కులు చెల్లించినవారమవుతాము.

ఈ అంశమును అర్థము చేసుకుంటూ మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. లేనిచో ఇది చింతించదగ్గ క్షణం. నోటితో దైవ ఏకత్వమును ప్రకటించుచు ఆచరణలో దానిని నిరాకరించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సంధి నిస్సందేహముగా ఒక గొప్ప ప్రవర్తన. మానవుని కొరకు ఇదెంతో ముఖ్యము.

వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లు బోధించెను. وَاَصْلِحُوْا ذَاتَ بَيْنِكُمْ పరస్పరం సంధిని కుదుర్చుకొనుము. وَالصُّلْحُ خَيْرٌ సంధి చాలా మంచిది. وَاِنْ جَنَحُوْا لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا వారు సంధికి ముందడుగు వేసినచో మీరు కూడ ముందడుగు వేయుము. మరల అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَعِبَادُ الرَّحْمٰنِ الَّذِيْنَ يَمْشُوْنَ عَلَى الْاَرْضِ هَوْنًا (అల్ ఫుర్ఖాన్:64) భూమిపై వినయ విధేయతతో నడుచువారే దయామయుని దాసులు. وَاِذَا مَرُّوْا بِاللَّغْوِ مَرُّوْا كِرَامًا వ్యర్థమగు పనికిమాలిన వాటి వద్ద నుండి పోవునప్పుడు గాంభీర్యముగా వెళ్లిపోయెదరు. اِدْفَعْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ فَاِذَا الَّذِيْ بَيْنَكَ وَبَيْنَهٗ عَدَاوَةٌ كَاَنَّهٗ وَلِيٌّ حَمِيْمٌ ఉత్తమమైన దానిని ప్రోత్సహించుము. అప్పుడు నీకు అతనికి మధ్య శత్రుత్వమున్న వ్యక్తి కూడ హఠాత్తుగా ఒక ప్రాణ స్నేహితునిగా మారిపోవును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నాలుక, చెవులు, కనులు అనగా ప్రతి అవయవయములో దైవభీతి ఏర్పాడాలని, దైవభీతి కాంతి అతని లోపల బయట ప్రకాశించాలని, సద్గుణములకు గొప్ప ఆదర్శముగా నిలవాలని, అనవసరంగా కోపము, ఆగ్రహానికి గురికాకూడదనే ఉద్దేశముతో ఈ సంస్థ సిద్ధము చేయబడెను. వారిట్లనిరి. జమాఅత్‌లోని అధికులలో ఇంకా కోపము అనే అలవాటు యున్నట్లు నేను గమనించితిని. చిన్న చిన్న విషయముల వలన కుట్ర, కోపము ఏర్పడి పరస్పరం జగడమాడుతారు. ఇటువంటి వారికి జమాఅత్‌లో

భాగస్వామ్యము లేదు. ఒకరు దూషించినప్పుడు మరొకరు మౌనము పాటించి అతనికి సమాధానమ్వికుండా యుండుటలో ఇబ్బంది ఏమిటో నాకర్థం కాదు. ప్రతి జమాఅత్ సంస్కరణ ప్రవర్తనలతో మొదలగును. ఆరంభములో సహనముతో సంస్కరణలో ప్రగతి చెందవలెను. అన్నిటికంటే ఉత్తమ పద్ధతి ఏమనగా ఎవరైనా దూషించినచో అల్లాహ్ తఆలా అతన్ని సంస్కరించవలెనని అతని కొరకు మనస్ఫూర్తిగా దుఆ చేయవలెను, మనసులో కోపము వుంచుకోకూడదు. సహనము, ఓర్పు, క్షమాగుణము వంటి గొప్ప లక్షణముల బదులు మూర్ఖత్వము యుండుటను అల్లాహ్ తఆలా ఏమాత్రం ఇష్టపడదు. ఈ సద్గుణములలో మీరు ప్రగతి చెందినచో త్వరలోనే దేవుని వరకు చేరుకోగలరు.

ఒక సందర్భమున ఉపదేశించుచు వారిట్లనిరి. నాతో సంబంధము ఏర్పరుచుకున్నచో నా సైన్యములో చేరినట్లు ప్రకటించినచో ఉత్తమ ప్రవర్తనలను అలవర్చుకోవలెను. మోసము, పీడన స్థితిని వీడవలెను. తమతో సంబంధము గల వారితో వారిట్లనిరి. తమ హృదయములను పవిత్రము చేసుకోవలెను, మానవ కరుణను పెంచుకొనుము. పీడితులకు సహాయము చేయుము. ప్రపంచములో సంధిని వ్యాపింపజేయుము. దీనితో వారి ఆధ్యాత్మికత పెరుగును. కనుక లేచి పశ్చాత్తాపము పడుము. తన సృష్టికర్తను రాజీ పరచుకొనుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దుష్టత్వము నుండి దూరముండగలరు, మానవుల పట్ల సానుభూతి వ్యక్తపరచుము, తమ హృదయములలో గల కోపములు, కుట్రలను వీడుము. ఈ అలవాటు వలన మీరు దేవదూతల వలె అగుదురని నేను ఉపదేశించుచున్నాను. మానవజాతి పట్ల సానుభూతి లేని మతము అపవిత్ర మతము. మానసిక కోపముతో కూడిన మార్గము ముళ్లతో నిండిన మార్గము. నాతో కలిసిన మీరు ఇలా యుండకుము. మతముతో ఏమి లభించును, సదా కోపమునకు ఆగ్రహమునకు గురగుటయేనా? మీరు ఆలోచించగలరు. దేవునిలో గల జీవితమును పొందుటకే ధర్మము. దేవుని లక్షణములు మానవునిలో ప్రవేశించనిదే ఆ జీవితము ఎవరికి లభించలేదు, భవిష్యత్తులో లభించదు. అల్లాహ్ కొరకు అందరిని కరుణించుము, తద్వారా ఆకాశము నుండి మీరు కరుణింపబడుదురు. మీ కాంతి సకల కాంతులపై విజయము సాధించు ఒక మార్గము నేను మీకు తెలుపుతాను. అదేమనగా మీరు సమస్త నీచ కుట్రలను, ఈర్ష్యలను వీడుము. మానవులకు సహకరించుము. దేవనిలో లీనమైపొమ్ము. అతని పట్ల గొప్ప విశ్వసనీయతను పాటించుము. ఈ పద్ధతితోనే అద్భుతములు సంభవించును. దుఆలు ఆమోదించబడును, దేవదూతలు సహకరించుటకు అవతరింతురు.

వారి బోధనను ఆచరించుచు మానవజాతి పట్ల సహకరించువారము, సంధికి పునాదివేయువారము, దైవ ఏకత్వ నీజమైన భావము తెలిసినవారము, సమాజములో ప్రేమానురాగము, ఆపాప్యయతను పంచువారము, ప్రాపంచిక కోరికలను మనపై పైచేయి సాధించకుండా చేయువారమై అల్లాహ్ తఆలా ప్రీతి అన్వేషణలో మనము సదా యుండుచు, ఇదే మనకు ప్రధానమైనదిగా అగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్)

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.........................................................................

.........................................................................

.........................................................................